## సీతారామ లిఫ్ట్ పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం పోలింగ్
- మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం
- మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం
- సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం
- పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును మిగతా 2లో..

## భద్రాద్రి జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2

## అట్టహాసంగా ఆరంభమైన కరుణగిరి మహోత్సవాలు

- మహోత్సవాలను ప్రారంభించిన బిషప్ డా.సగిలి ప్రకాష్
- వచ్చేనెల రెండవ తేదీ వరకు ఆధ్యాత్మిక వేడుకలు
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న వేలాదిమంది క్రైస్తవులు
- మహోత్సవాల షెడ్యూల్ ను ప్రకటించిన
- కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు

3



## టెన్నిస్ టోర్నమెంట్‌లో సంచలనం

- డబుల్స్ విజేతలుగా మాచెర్ల, శర్మ
- తుది దశకు చేరుకున్న పోటీలు

4



## ప్రణాళికతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం
- కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు
- ఏన్కూరు మండల పర్యటనలో జిల్లా కలెక్టర్

5



# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు. జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

## వరదల్లో నష్టపోయిన ఇండ్లకు ఇంటి పన్ను రద్దు చేయాలి : సిపిఎం



**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మంలో సెప్టెంబర్ లో వచ్చిన వర్షాలకు చాలా ప్రాంతాలు ఇండ్లు మునిగిపోయి ప్రహరీ గోడలు కూలిపోయి ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం పాడైపోయినాయి అటువంటి ఇళ్లకు మున్సిపాలిటీ విధించే ఇంటి పన్నును రద్దు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక గుమస్తాల సంఘ భవనం లో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ సమావేశం వజినేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడు తూ సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల వరదల వచ్చిన ప్రాంతంలో జనజీవనం మొత్తం భారీగా స్తంభించిందని ఒక పదిహేను రోజులు పాటు ప్రజలు ఇంట్లోకి వెళ్లలేదని వస్తువుల మొత్తం పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు ఆర్థికంగా నష్టపోయి ఉన్నారని వారికి ప్రభుత్వం తక్షణమే ఇంటి పన్నును రద్దుచేసి వరద బాధితులను ఆదుకోవాలని సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం పార్టీ త్రీ టౌన్ నాయకులు ఎస్ కే ఇమామ్, యర్రా రంజిత్ ,ఎస్ కే సైదులు, శీలం వీరబాబు, ఎస్ కే బాబు,సోమవరపు సుధీర్ ,యర్రా మల్లికార్జున్,రంగు హనుమంతచారి, ఎస్కే కాశం, సారంగి పాపారావు ,యర్రా నగేష్ కన్నకంటి శ్రీనివాసాచారి,నాయిని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ చేపట్టామని, జిల్లాలో మొత్తం 2022 మంది ఓటర్లకు గాను 1859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇందులో పురుషులు ఓటర్లు 973 మరియు మహిళా ఓటర్లు 886 ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 91.94% గా నమోదయిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ రిసెప్షన్ సెంటర్ కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రతి రోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనాలి**
- **విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి**
- **ఏన్కూరు రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహరీ గోడ, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్లి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధతపై చైతన్యపరి చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని



కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సీతారామ లిఫ్ట్ పనుల్లో వేగం పెంచాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం



చేయాలని అధికారులు ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆరంభమైన కరుణగిరి మహోత్సవాలు

- మహోత్సవాలను ప్రారంభించిన బిషప్ డా.సగిలి ప్రకాష్
- వచ్చేనెల రెండవ తేదీ వరకు ఆధ్యాత్మిక వేడుకలు
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న వేలాదిమంది క్రైస్తవులు
- మహోత్సవాల షెడ్యూల్ ను ప్రకటించిన
- కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రం, తెలంగాణ గుణదలగా పేరుగాంచిన కరుణగిరి యాత్ర మహోత్సవాలు గురువారం అట్టహాసంగా ఆరంభమయ్యాయి. మార్చి 2వ తేదీ వరకూ జరుగనున్న ఈ మహోత్సవాలను ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి





నుంచి ప్రారంభమయ్యాయని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు గురువారం తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవములు



పూజ ఉంటుందన్నా రు. కరుణామయని రథంతో ప్రదక్షణ, తప్పిపోయిన కుమారుడు నాటక ప్రదర్శన ఉంటుందని ఫాదర్ మాథి న్యూ



పలువురు విచారణ గురువులు, తప్పట శౌరీ, ప్రోక్రటర్, ఐసాక్ కరుణగిరి డైరెక్టర్ వరప్రసాద రాజు తదితరుల సమక్షంలో పాల్గొన్న వేలాది భక్తులు సంఘ పెద్దలు కరుణగిరి కమిటీ సభ్యులతో కలిసి బిషప్ డా.సగిలి ప్రకాష్ మహోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. గురువారం నుండి మూడు రోజుల పాటు జరగనున్న ప్రత్యేక ప్రార్థన సమావేశాలలో అంతర్జాతీయ సువార్తికులు ఫాదర్ బెన్నీ బృందం ప్రసంగిస్తారు. కాగా తొలిరోజున కరుణగిరిలో ఘనంగా అలంకరించిన ప్రాంగణములు దేవుని యొక్క వివిధ సూక్తుల తో ప్రత్యేక ఆకర్షణ అలంకరణంగా ఏర్పాటు చేసిన కరుణగిరి ప్రధాన ద్వారం వద్ద ఉన్న జయస్తంభం వద్ద ఉత్సవాలను బిషప్ ప్రారంభించారు. అనేకమంది భక్తులు హాజరు కాగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**భక్తితో రండి...దీవెనలతో వెళ్లండి...**

ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి చెందిన కరుణ గిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవము లు గురువారం



మార్చి నెల రెండవ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ వేడుకలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నుంచి వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని తెలియజేశారు. ఫిబ్రవరి 27 గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్.సి.యం ఖమ్మం మేత్రరాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాకావిష్క రణ చేసి దివ్య బలి పూజతో మహోత్సవములను ప్రారంభించారని అయన తెలిపారు. నేడు 28వ తేదీ శుక్రవారం ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఎస్ విడి ఫాదర్ బెన్నీ చే ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రసంగం, స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. ఈ నెల 1వ తేదీన ఖమ్మం మేత్రాసనం విశ్రాంత పీఠాధిపతి మైపన్ పాల్ చే ప్రత్యేక దివ్య బలి

వరప్రసాద్ రాజు తెలియజేశారు. చివరి రోజు మా ర్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం కర్నూలుకు చెందిన డిడి గోరంట్ల జ్యానేష్, ఖమ్మం మేత్రారాసనం పీఠా ధిపతి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, మత గురువుల ఆధ్వర్యంలో పండుగ సమిష్టి దివ్య బలి పూజ నిర్వహిస్తామని తెలిపారు. ఈ దివ్యపూజ అనంతరం పురుషులకు,మహిళలకు విడివిడిగా కోలాటం పోటీలు నిర్వహిస్తామని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రదర్శించడం జరుగుతుందని, నాలుగు రోజు లపాటు జరిగే కరుణగిరి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొనాలని, వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు తెలియజేశారు. భక్తులు నమ్మకంతో భక్తితో వచ్చి దీవెనలతో వెళ్లాలని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్**

టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈ రోజు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల మరియు పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## నర్సిరెడ్డి గెలుపుతోనే విద్యా సమస్యల పరిష్కారం: యుటీఎఫ్



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

నల్గొండ - ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపుతోనే విద్య రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీ.నాగమల్లేశ్వరరావు, జూనియర్ కళాశాల లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, కేజీబీవీ ఉపాధ్యాయ సంఘం జిల్లాకార్యదర్శి ఎం.కవిత లు మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాలు, పైరవీలకు తావులేకుండా విద్యరంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కు నర్సిరెడ్డి పని చేశారన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన అభిమానులు వివిధ సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ మండల కార్యదర్శి బీ.మంగీలాల్, నాయకులు బాలాజీ, భాస్కర్, బానోత్ రాందాస్, కేలోత్ రాములు, ఈరునాయక్ టీపీటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, రాంకోటి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు వై.ప్రకాష్,గిరిజన సంఘం నాయకులు మూడు శోభన్,బానోత్ బన్సీలాల్, వజ్జా రామారావు, ముక్కా సీతారాములు, కే.ఉమావతి, యనమగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు,రేగళ్ల మంగయ్య. రాచర్ల రణధీర్. అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా చల్లగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఎల్లయ్య కుటుంబానికి అండగా బీఆర్ఎస్



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన నేర్సుల ఎల్లయ్య పంట నష్టపోయి తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఎల్లయ్య కుటుంబానికి బీ. ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.12000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మనోధైర్యం చెందకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో.. గురజాల హనుమంతరావు, పొట్ల సీతయ్య, పొట్ల అచ్యుతరావు, చింతల వెంకటేశ్వర్లు, పువ్వాళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ టోర్నమెంట్‌లో సంచలనం

- డబుల్స్ విజేతలుగా మాచెర్ల, శర్మ
- తుది దశకు చేరుకున్న పోటీలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటూఏ రూ. 2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025లో పురుషుల డబుల్స్ ఫైనల్ ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ పోటీలో తీర్థ శశాంక్ మాచెర్ల (తెలంగాణ) మరియు అతర్వ శర్మ (మహారాష్ట్ర) జంట, వంశ్ బిష్ట్ (డిల్లీ) మరియు దేవాసిస్ సాహూ (ఒడిస్సా) జంటపై నేరుగా 6-4, 6-4 తేడాతో విజయం సాధించారు. ఈ హై-స్టేక్ మ్యాచ్‌కు మరింత ప్రాముఖ్యతను తీసుకురావడానికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, చేతుల మీదుగా ప్రత్యేక టాస్ నిర్వహించబడింది. బహుమతి ప్రదానోత్సవంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విజేతలకు మరియు ఫైనలిస్టులకు ట్రోఫీలను అందజేశారు. అలాగే, టోర్నమెంట్ స్పాన్సర్ శ్రీ చల్లపల్లి శ్రీనివాస్ రావు, టోర్నమెంట్ డైరెక్టర్ డా. కాసినేని అనిల్ కుమార్, ఖమ్మం డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, చల్లపల్లి కుటుంబ సభ్యులు, ఇతర గౌరవనీయ అతిథులు హాజరయ్యారు. టోర్నమెంట్ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, నేడు ఉదయం 9:30 గంటలకు జరగనున్న పురుషుల సింగిల్స్ ఫైనల్ మరొక ఆసక్తికరమైన పోటీగా ఉండనుంది.

**తుది దశకు చేరిన జాతీయ టెన్నిస్ పోటీలు**

చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటీఏ రూ. 2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025 సింగిల్స్ ఫైనల్‌లో తలపడనున్నారు. మాచర్ల, శర్మ డబుల్స్ ఫైనల్‌లో ప్రవేశించారు. చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటీఏ రూ. 2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025 ఉత్కంఠభరితమైన ఫైనల్ దశకు చేరుకుంది. అథర్వ శర్మ (మహారాష్ట్ర) ఓగెస్ థేజో జయ ప్రకాష్ (తమిళనాడు) తమ సెమీఫైనల్ విజయాలతో పురుషుల సింగిల్స్ ఫైనల్‌కి అర్హత సాధించారు. డబుల్స్ విభాగంలో కూడా హోరాహోరీ పోరు జరిగింది, ఇందులో తీర్థ



శశాంక్ మాచర్ల (తెలంగాణ), అథర్వ శర్మ (మహారాష్ట్ర) జంట, వంశ్ బిష్ట్ (దిల్లీ) %డ% దేబాసిస్ సాహూ (ఒడిశా) జంట ఫైనల్‌కి ప్రవేశించాయి.

**సింగిల్స్ ఫైనల్-శర్మ, జయ ప్రకాష్**

మొదటి సింగిల్స్ సెమీఫైనల్‌లో అథర్వ శర్మ (మహారాష్ట్ర) తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ రికీ చౌదరి (దిల్లీ)పై 6-2, 6-1తో విజయాన్ని సాధించాడు. టాప్ సీడ్ ఉడిత్ కంబోజ్‌ను ఓడించి సంచలనం సృష్టించిన శర్మ, ఫైనల్‌లో కూడా అసాధారణ ఆటతీరు కనబరుస్తాడని ఆశిస్తున్నారు. రెండో సెమీఫైనల్‌లో ఓగెస్ థేజో జయ ప్రకాష్ (తమిళనాడు) సుదీర్ఘ పోరాటం అనంతరం సందేశ్ డి కురలే (మహారాష్ట్ర)పై 6-2, 7-6(3)తో గెలుపొందాడు. మొదటి సెట్‌లో సులభంగా గెలిచిన జయ ప్రకాష్, రెండో సెట్‌లో టైబ్రేక్‌లో గట్టి పోటీని ఎదుర్కొని విజయం సాధించాడు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు కు, కనీస మద్దతు ధర క్వింటా కు రూ 25 వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు కు కృషి చేయాలి అని గురువారం శాసన మండలి సభ్యులు తాతా మధు కి అఖిల పక్ష రైతు సంఘాల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతుంది అని మిర్చి రైతులకు వైరస్, తెగుళ్లు, నల్లి మూలంగా నష్టం జరిగింది అని మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులు పై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుడు పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్, తెగుళ్లు, వాతావరణ మార్పులు మూలం గా సంభవిస్తున్న నష్టం , సరైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి



సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది అన్ని, మిర్చి పంట ను ఆహార పంట గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని , ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు కు ప్రత్యేక కృషి చేయాలి అని కోరారు. మార్చి 3 కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా కు మద్దతు ఇవ్వాలని కోరారు.రైతు సంఘాల ప్రతినిధులు బొంతు రాంబాబు, మాది నేని రమేష్,కొండపర్తి గోవిందరావు, ఎస్ కె మీరా, చుంచు విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం
- కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు
- ఏన్కూరు మండల పర్యటనలో జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటు న్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఓ రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల పరామర్శ..





ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం జన్నారం గ్రామంలో గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం వారి స్వగృహం నందు పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు నాయక్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నాయకులు పొన్నం హరికృష్ణ, ముత్యాల వెంకటప్పారావు, చుంచు విజయ కుమార్, యంగ్రాతి మోహనరావు, సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల కల్యాణం



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా మండలం స్నానాల లక్ష్మి పురం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దంపతులు హాజరయ్యారు. శివపార్వతులకళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శివపార్వతుల కళ్యాణం జరిపించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ కార్యక్రమం లో నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరావు, పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్,శీలం వెంకట నర్సిరెడ్డి,నూతి సత్యనారాయణ, దొడ్డ పుల్లయ్య, ,బాలాజీ నాయక్,మల్లు రామకృష్ణ,పమ్మి అశోక్,అదుసుమల్లి గణేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- మంత్రి తుమ్మల పూజలు



ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేసి, సంక్షేమంలో స్వర్ణ యుగంలా పేరు తెచ్చుకోవాలని, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని టీఎన్జీవోస్ కాలనీలో నీ శివాలయ అభిషేక కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పలు ప్రాంతాలలో శివాలయాలను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మహా శివరాత్రి సందర్భంగా టీఎన్జీఓస్ (ఈ) బ్లాక్ కాలనీ లోని దేవాలయ సముదాయం లోని శివాలయ అభిషేక కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల ఛైర్మన్ మరియు రాష్ట్ర టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టీజీఈజేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు మరియు ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరా.. ప్రజలను చల్లంగా చూడవయ్యా..

- తీర్థాలలో శివయ్యకు ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీజీ ఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



ప్రఖ్యాత తీర్థాలలోని సంగమేశ్వర స్వామి దేవస్థానాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం సందర్శించుకున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయ జిల్లాల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో...: కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# యూత్ ఐకాన్ డా.మయూర్

## ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా.హనుమాన్ తనయుడి అసమాన ప్రతిభ

వనం నాగయ్య,
కెరటం న్యూస్
ప్రతినిధి

**నాన్న ఆర్థోపెడిక్ వైద్య రంగంలో** తలపండిన వైద్య నిపుణులు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వైద్యులు.. అమ్మ గృహిణి. మేనమామలు, ఇంకా అనేక మంది తమ రక్త సంబంధీకులు వైద్య రంగంలో ప్రముఖ వైద్యులుగా ఉన్నారు. అంతేకాదు.. ఆయన ముత్తాత, ధాడీల ముద్దుబిడ్డ, బంజారాల తరపున భారతదేశపు మొట్టమొదటి పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీరాంసింగ్ తన ముత్తాత కావడం విశేషం. ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. అనేక మంది వైద్యులుగా రాణించడంతో వారి ప్రభావం ఆయనపై పడింది. అత్యుత్తమ ప్రతిభతో ఎంబీబీఎస్ వైపు అడుగులు మళ్లించి అలుపెరగని ప్రస్థానంతో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన కేరళ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఎస్‌సీటీఐఎంఎస్‌లో న్యూరాలజీ డీఎం సీటు ఓపెన్ కేటగిరీలో సాధించారు. అనుకున్న లక్ష్యం కోసం అసమాన అధ్యయనాలు చేస్తూ అత్యున్నత న్యూరో విభాగంలోని శాస్త్ర శిఖరాన్ని అందిపుచ్చుకోవ దానికి అసల్కైన లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు. ఇంతకూ ఆయన పేరు ఏమిటనేగా మీ సందేహం. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. హనుమాన్ తనయుడు డా.మయూర్.

**ఇందుకు సంబంధించి కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం..**

- ప్రతిష్టాత్మక ఎస్‌సీటీఐఎంఎస్‌లో న్యూరాలజీ డీఎం సీటు
- తండ్రికి తగ్గ తనయుడిలా కీర్తి
- డా.మయూర్‌కు ఖమ్మం ఐఎంఏ సభ్యుల ప్రశంసల వెల్లువ
- అసాధారణ ప్రతిభతో ఖమ్మం జిల్లాకు వన్నె తెచ్చిన యువ వైద్యుడు

### తండ్రికి తగ్గ వనయుడిలా కీర్తి కిరీటం డా.మయూర్

ఆర్థోపెడిక్ సర్జరీల్లో కొత్త పుంతలు తొక్కిస్తూ అత్యంత అధునాతమైన ఇలిజారోవ్ పద్ధతిలో ఖమ్మం గడ్డపై తొలి సారిగా ఆధునిక సర్జరీలు చేసిన నేర్పరితనం ఆయన తండ్రి డా. హనుమాన్‌ది. ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ విభాగంలో ప్రొఫె సర్‌గా భావి వైద్యులను తయారు చేసేలా ప్రొఫెసర్‌గా తన సేవలందిస్తున్నారు. అందుకే నాన్నే ఆయనకు రియల్ హీరో...ఆధునిక వైద్య రంగంలో నాన్న సంపాదించిన అత్యుత్తమ సేవా పురస్కారాలను చూసి తాను కూడా వైద్యుడిని కావాలన్న డా.మయూర్ లక్ష్యం అన్ని సంద ర్భాలలోనూ నెరవేరుతోంది. ఖమ్మం గడ్డపై పుట్టిన డా.మయూర్ యువ వైద్యునిగా ఇప్పటికే ఎంతో ప్రతిభ చూపి అత్యున్నత వైద్య విద్యవైపు అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా అనేక రుగ్మతలకు కారణమౌతున్న మానవ శరీరంతో పాటు కోట్లల్లో ఉండే మెదడు నరాల్లోని అంతుచిక్కని మార్పులను, కదలికలను పసిగట్టేందుకు గాను న్యూరో వైద్య శాస్త్రంలో అత్యున్నత శాస్త్ర శిఖరాన్ని అందుకుని ఖమ్మం జిల్లా పేరును ఖండాంతరాలకు చాటేం దుకు డా.మయూర్ అలుపెరగని లక్ష్యం వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు.



### ఖమ్మం టూ కేరళ..

చిన్న లక్ష్యం ఒక పెద్ద నేరం.. అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్టుగా డా.మయూర్ ఉన్నతమైన ఆశయం, ఒక పెద్ద లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో (ఐఎన్ఐసీఈటీ) 2025 విద్యా సంవత్సరానికి గాను ఇటీవల జరిగిన సూపర్ స్పెషాలిటీ వైద్య ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. దేశ వ్యాప్తంగా ఎంతో పోటీ ఉన్నప్పటికీ ఓపెన్ కేటగిరీలో ప్రతిభ కనబరుస్తూ యువ వైద్యుడు మయూర్ తిరువనంతపురం కేరళలోని ప్రతిష్టాత్మ కమైన వైద్య విద్యా సంస్థ అయిన శ్రీ చిత్ర తిరుణాల్ ఇనిస్టిట్యూట్‌లో (ఎస్‌సీటీఐఎంఎస్) సూపర్ స్పెషాలిటీ కోర్సులో డీఎం న్యూరాలజీ విభాగంలో సీటు సాధించారు. చదువుల్లో కృషి ఫలితంగా తన అభిరుచి ప్రకారం కోరుకున్న బ్రాంచ్, ఇష్టమైన కాలేజీలో సీటు సాధించినందుకు తండ్రి డా.హనుమాన్‌తో పాటు ఐఎంఏకి చెందిన సీనియర్ వైద్యులు ప్రముఖులు సన్నిహితులు స్నేహితులు అభినందించారు.

### యూత్ ఐకాన్ డా.మయూర్

పూలల్లో సువాసన.. మనుషుల్లో యోగ్యత దాచినా దాగవు.. అని భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్టుగా ఖమ్మం నగరానికి చెందిన మయూర్ 10వ తరగతి వరకు హైదరాబాద్‌లోని గురుకుల పాఠశాలలో చదివారు. ఇంటర్మీడియట్ విద్యను విజయవాడలోని శ్రీ చైతన్యలో చదివారు. కోలార్‌లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీస్ పూర్తి చేశారు. పీజీ కోర్సును ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్, జోద్‌పూర్)లో ఎండి జనరల్ మెడిసిన్ ను పూర్తి చేశారు. చిన్నప్పటి నుంచి చదువులలో రాణిస్తూ ప్రముఖ విద్యాసంస్థలో న్యూరాలజీ సీటు సాధించినందుకు గాను పలువురు తమ అభినందనలు తెలిపారు.

